క్లుప్తంగా

ట్యాంకర్లతో నీటి సరఫరా



ట్యాంకర్ వద్ద నీటిని పట్టుకుంటున్న మహిళలు

మద్దికెర: మండల పరిధిలోని పెరవలి గ్రామంలో సర్పంచ్ మల్లికార్జున, ఈఓ సుధాకర్ ఆధ్వర్యంలో ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేశారు. వారు మాట్లాడుతూ ఎప్పుడూ లేనంతగా భూగర్భజలాలు అడుగంటిపోవడంతో తాగునీటి ఎద్దడి ఏర్పడిందన్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి వారి సూచనలతో ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేస్తున్నామన్నారు.

గర్భిణులకు స్కానింగ్ పరీక్షలు

పత్తికొండ రూరల్: స్థానిక ప్రభుత్వాసుపత్రిలో గురువారం 328 మంది గర్భిణులకు గైనకాలజిస్టు డాక్టర్ కల్పన స్కానింగ్ పరీక్షలు నిర్వహించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి గర్భిణి ప్రభుత్వ ఆస్పత్రిలోనే కాన్పు కావాలని సూచించారు. కాగా గర్భిణులకు, వారి సహాయకులుకు సేవాదళ్ వ్యవస్థాపక అధ్యక్షుడు పోచిమిరెడ్డి మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో భోజన సదుపాయాన్ని కల్పించారు.

వైభవంగా గ్రామోత్సవం



తేరు లాగుతున్న భక్తులు

పత్తికొండ రూరల్: స్థానిక బ్రాహ్మణ వీధిలో కొలువైన పురాతన ఆలయం శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి రథోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం స్వామివార్ల గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఆలయ ధర్మకర్త అమరావతి శివరామక్రిష్ణయ్య ఆధ్వర్యంలో అర్చకులు సత్యనారాయణ ఉదయం కలశస్థాపన పూజల అనంతరం స్వామివార్లకు శాస్త్రోక్తంగా పూజలు చేశారు. మేళతాళాలు, డప్పువాయిద్యాల మధ్య గరుడోత్సవం ఘనంగా జరిగింది. భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ముగిసిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

ఆలూరు రూరల్: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నిర్వహించిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రశాంతంగా ముగిసిందని, నాలుగు రోజుల్లో 91.96 శాతం పోలింగ్ నమోదు అయ్యిందని ఆలూరు అసెంబ్లీ ఎన్నికల అధికారి రాము నాయక్ గురువారం తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో 1,519 మంది ఉద్యోగులు, 228 హోం ఓటింగ్ ఓటర్లను ఎంపిక చేశామన్నారు. ఈనెల 6 నుంచి గురువారం సాయంత్రం వరకు జరిగిన పోస్టల్ బ్యాలెట్ పోలింగ్‌లో 1,397 మంది ఉద్యోగులు, 215 మంది హోం ఓటింగ్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకున్నట్లు చెప్పారు.

కర్ణాటక మద్యం పట్టివేత

- నలుగురి అరెస్ట్



మద్యం, బైక్‌లను చూపుతున్న సెబ్ సీఐ

కృష్ణగిరి: మండల పరిధిలోని సంగాల గ్రామం వద్ద గురువారం రెండు బైక్‌లపై తరలిస్తున్న 11 బాక్సుల్లోని (1056 టెట్రా ప్యాకెట్లు) రూ.66,500 విలువైన కర్ణాటక మద్యాన్ని పట్టుకున్నట్లు కోడుమూరు సెబ్ స్టేషన్ సీఐ రామాంజనేయులు తెలిపారు. కృష్ణగిరి మండలం రేగులపాడు గ్రామానికి చెందిన కత్తి రామకృష్ణ, చిట్యాల మాధవ కృష్ణ, దేవనకొండ మండలానికి చెందిన బోయ శేఖర్, కురువ రామాంజనేయులను అరెస్ట్ చేసి బైక్‌లను సీజ్ చేశామన్నారు. కేసు నమోదు చేసి నిందితులను డోన్ కోర్టులో హాజరుపరిచి మెజిస్ట్రేట్ ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించామని వెల్లడించారు. దాడుల్లో ఎస్‌ఐ అలీబేగ్, హెచ్‌సీ హనుమంతు, పీసీలు అన్సర్‌బాషా, శంకర్‌నాయక్, అఫ్రోజ్ బాషా పాల్గొన్నారు. సీఐ మాట్లాడుతూ.. ఎన్నికల దృష్ట్యా ఎవరైనా ఓటర్లను ప్రలోభాలకు గురిచేస్తే 9440902575, ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ 9440902560 నంబర్లకు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

మద్దికెర: మండల కేంద్రంలో పెనుగొండ ఊరువాకిలి సమీపంలోని ట్రాన్స్‌ఫార్మర్ వద్ద గురువారం విద్యుదాఘాతానికి గురై గ్రామానికి చెందిన విష్ణువర్ధన్‌యాదవ్ ఆవు మృతిచెందింది. విద్యుత్ శాఖాధికారులు తక్కువ ఎత్తులో ట్రాన్స్‌ఫార్మర్ నిర్మించిడం వల్ల తరచూ మూగజీవాలు ప్రమాదాలకు గురవుతున్నాట్లు ప్రజలు వాపోయారు. మరిన్ని జీవాలు మృత్యువాత పడకముందే ట్రాన్స్‌ఫార్మర్‌ను ఎత్తులో నిర్మించాలని పలువురు కోరారు.

టీడీపీకి ఓటేస్తే జీవితాలు అంధకారం



చుంచు ఎర్రగుడిలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

కృష్ణగిరి: చంద్రబాబును నమ్మి టీడీపీకి ఓటేస్తే ప్రజల జీవితాలు అంధకారమవుతాయని ఎంపీపీ డాక్టర్ కంగాటి వెంకట్రామిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని చుంచు ఎర్రగుడి, తొగర్చేడు గ్రామాల్లో గురువారం ఆయన వైఎస్సార్‌సీపీ యువజన విభాగం జిల్లా కార్యదర్శి లక్ష్మీకాంతరెడ్డి, వైస్ ఎంపీపీలు బోయ సునీల, రాజేశ్, సర్పంచ్ మహదేవమ్మతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. రాబోయే ఐదేళ్ల ప్రశాంతంగా, సంతోషంగా ఉండాలంటే ఫ్యాన్ గుర్తుపై ఓటేసి మరోసారి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిని చేసుకోవాలని కోరారు. ఈనెల 13న ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిను గెలిపించుకునేందుకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో నాయకులు భీమిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బాల వెంకట్రాముడు, శ్రీనివాసరెడ్డి, దస్తగిరి, రామచంద్రుడు, రమేశ్, రామకృష్ణ, పోచన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామగ్రామాన ఎన్నికల ప్రచారం



రామళ్లకోటలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు, కార్యకర్తలు

వెల్దుర్తి(కృష్ణగిరి): ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో గ్రామ గ్రామాన వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం హోరెత్తుతోంది. ఆయా గ్రామాల నాయకులు తమతమ గ్రామ పరిధిలో ఉదయం, సాయంత్రం డమ్మీ ఈవీఎంను వెంట తీసుకుని ఫ్యాన్ గుర్తుపై ఎలా ఓటెయ్యాలో తెలుపుతూ, మేనిఫెస్టో కాపీలు పంచుతూ ప్రచారం చేస్తున్నారు. ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిను, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్లి ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. గురువారం సాయంత్రం వాన జోరులో సైతం పలు గ్రామాల్లో ప్రచారం కొనసాగించారు.



ప్రచారానికి హాజరైన ప్రజలు

జగనన్నతోనే సంక్షేమం సాధ్యం

- వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి



ప్రజలకు అభివాదం చేస్తున్న విరూపాక్షి

చిప్పగిరి: జగనన్నతోనే ప్రజల సంక్షేమం సాధ్యమని వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి అన్నారు. గురువారం జేఏసీ జిల్లా కో ఆర్డినేటర్ తెర్నేకల్లు సురేంద్రరెడ్డి, పార్టీ నాయకులు వైకుంఠం మల్లికార్జునతో కలిసి ఆయన మండల కేంద్రంలో ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు నాయుడు చెప్పే మాయ మాటలు నమ్మవద్దని, మంచి చేసిన జగనన్న వెంటే ప్రతిఒక్కరూ నడవాలని విరూపాక్షి కోరారు. 40 ఏళ్ల ఇండస్ట్రీ అని చెప్పుకుంటున్న చంద్రబాబు నాయుడు 2014 ఎన్నికల్లో ఇచ్చి హామీలలో ఒక్కటి కూడా నెరవేర్చకుండా ప్రజలను మోసం చేశాడన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను చేరవేస్తున్న జగనన్న పాలన కావాలంటే ఈనెల 13న ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి కర్నూలు ఎంపీగా బీవై రామయ్యను, ఆలూరు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ సురేష్‌రెడ్డి, నాయకులు డాక్టర్ కిరణ్‌రెడ్డి, జెడ్పీటీసీ, ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కావాలంటే జగనే రావాలి

- బెదిరింపులకు భయపడొద్దు
- వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి



పెండేకల్లులో అభివాదం చేస్తున్న శ్రీదేవి



తుగ్గలిలో మాట్లాడుతున్న శ్రీదేవి

తుగ్గలి: సంక్షేమ పాలన కావాలంటే మరోసారి జగనన్నే ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్‌సీపీ పత్తికొండ అసెంబ్లీ అభ్యర్థి కంగాటి శ్రీదేవి ప్రజలకు అన్నారు. గురువారం మండలంలోని ముక్కెళ్ల, పెండేకల్లు, ఎద్దులదొడ్డి, తుగ్గలి, గిరిగెట్లలో రోడ్‌షో ద్వారా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ప్రజలను ఉద్దేశించి శ్రీదేవి మాట్లాడారు. పేదలకు మేలు జరుగుతుంటే చంద్రబాబు జీర్ణించుకోలేక పోతున్నారన్నారు. అందుకే సంక్షేమ పథకాలు పేదలకు అందకుండా చేసే కుట్రలో భాగంగానే వలంటీర్లను విధులకు దూరం చేయించాడన్నారు. పింఛన్‌దారులందరూ కలిసి బాబుకు ఓటుతో బుద్ధి చెప్పాలన్నారు. పార్టీలు మారుతూ ఓ నాయకుడు ఓటర్లను బెదిరింపులకు గురిచేస్తున్నారని, అలాంటి బెదిరింపులకు ఎవరూ భయపడవద్దని ఆమె భరోసా ఇచ్చారు. తుగ్గలిలో సీసీ రోడ్ల కోసం రూ.70 లక్షలు మంజూరు చేస్తే పంచాయతీ తీర్మానం ఇవ్వకుండా సర్పంచ్ గ్రామాభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా, బెదిరింపులకు దిగినా వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమన్నారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా, తాను ఎమ్మెల్యేగా గెలవడం ఖాయమన్నారు. గతంలో వచ్చిన దానికంటే ఎక్కువగా మెజార్టీ ఇవ్వాలని ప్రజలను కోరారు. త్వరలోనే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పడుతుందని, అప్పుడు సంక్షేమ పథకాలతో పాటు గ్రామాలను మరింత అభివృద్ధి చేస్తామన్నారు. జగనన్న ప్రభుత్వంలో మేలు జరిగిన వారంతా మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓట్లేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరారు. అంతకు ముందు పెండేకల్లులో వైఎస్సార్‌సీపీ నాయకుడు హనుమంతు మాట్లాడుతూ శభాష్‌పురంలో టీడీపీ ప్రచారంలో కేఈ ప్రభాకర్ తనను తోక కత్తిరిస్తానని బెదిరించడం సరికాదన్నారు. ప్రజల కోసం ప్రాణం పోయినా లెక్కచేయనన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయలక్ష్మి, రమ్య, లీలావతి, పద్మావతి, నాగేష్, పులికొండనాయక్, శ్రీనివాసరెడ్డి, భాస్కరరెడ్డి, మోహన్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, హనుమంతు, చంద్రశేఖరరెడ్డి, బసిరెడ్డి, మద్దిలేటి, విష్ణువర్ధనరెడ్డి, ఫణిభూషణరెడ్డి, రణధీర్‌రెడ్డి, రాజు, రంగన్న పాల్గొన్నారు.

గోవర్ధనగిరి గ్రామంలో..



వృద్ధురాలిని ఓటు అడుగుతున్న రామ్మోహన్ రెడ్డి

వెల్దుర్తి(కృష్ణగిరి): మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో కంగాటి రామ్మోహన్‌రెడ్డి గురువారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి జగనన్న పాలనలో జరిగిన మేలును వివరించి, చంద్రబాబు మోసాలను గుర్తు చేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకు ఓటేయాలని కోరారు. ఈ నెల 13న రెండు ఓట్లు ఫ్యాన్‌కు వేసి ఎమ్మెల్యేగా కంగాటి శ్రీదేవిని, ఎంపీగా బీవై రామయ్యను గెలిపించాలని కోరారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి



నమూనా ఈవీఎం ద్వారా ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న హనుమంతు

తుగ్గలి: ఫ్యాన్ గుర్తుపై ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు కంగాటి శ్రీదేవి, బీవై రామయ్యను గెలిపించాలని కోరుతూ గురువారం డీసీ కొండ, జీజీరాల్లలో ఆ పార్టీ నాయకుడు, సచివాలయ కన్వీనర్ హనుమంతు ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నమూనా ఈవీఎంలపై ఓటర్లకు అవగాహన కల్పించారు. వైఎస్సార్‌సీపీని గెలిపిస్తేనే సంక్షేమ పథకాలన్నీ కొనసాగుతాయన్నారు.

వైఎస్సార్‌సీపీలో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న విరూపాక్షి

చిప్పగిరి: హొళగుంద, దేవనకొండ మండలాల్లోని వందవాగిలి, నల్లచెలిమల గ్రామాలకు చెందిన టీడీపీ, జనసేన, కమ్యూనిస్ట్ పార్టీల నుంచి 35 కుటుంబాలు గురువారం వైఎస్సార్‌సీపీలో చేరాయి. వారికి పార్టీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి బుసినే విరూపాక్షి తన స్వగృహంలో కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో వడ్డే హనుమంతు, నరసింహుడు, నాగన్న, రాజు, రవి, హరికృష్ణ, చిన్న తిమ్మప్ప, శ్రీనివాస్, లక్ష్మన్న, దొరప్ప, చంద్రన్న, తదితరలు పాల్గొన్నారు.

కంగాటి శ్రీదేవి ఆధ్వర్యంలో..



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే శ్రీదేవి

మద్దికెర: మండల పరిధిలోని ఎం.అగ్రహారానికి చెందిన టీడీపీ కార్యకర్తలు, వైస్ ఎంపీపీ మహేష్‌రెడ్డి, నాయకులు వెంకటేశులు, బురుజుల శేఖర్, ఉప సర్పంచ్ రాము ఆధ్వర్యంలో మల్లిబోయిన పిచ్చయ్య, పార్వతయ్య, సీనప్ప, నాగార్జున, చంద్రతో పాటు మరో పది మంది ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి కండువాలు వేసి శ్రీదేవి సాదరంగా ఆహ్వానించారు.

పోలింగ్ అధికారులకు భోజనం ఏర్పాటు చేయాలి

- జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్



మాట్లాడుతున్న డీఈఓ శామ్యూల్

ఆలూరు: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈనెల 13న పోలింగ్ బూత్‌లలో విధులు నిర్వహించనున్న అధికారులకు ప్రభుత్వ పాఠశాల మధ్యాహ్న భోజన నిర్వాహకులతో భోజనం తయారు చేయించాలని డీఈఓ శామ్యూల్ మండల విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంలోని ఆర్టీటీ ఆడిటోరియంలో ఆయన ఎంఈఓలు, హెచ్‌ఎంలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులతో గురువారం సమావేశమయ్యారు. ఈసందర్భంగా డీఈఓ మాట్లాడుతూ నియోజకవర్గంలో 294 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో వంట ఏజెన్సీల సాయంతో భోజన ఏర్పాట్లు చేయాలన్నారు.



సమావేశానికి హాజరైన ఎంఈఓలు, హెచ్‌ఎంలు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు

వర్షం..హర్షం

- చల్లబడిన వాతావరణం
- వేసవిదుక్కులకు అనుకూలం

నియోజకవర్గాల్లో గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురిసింది. రెండ్రోజుల క్రితం వరకు భరించలేని ఎండ వేడి నుంచి ఈ వర్షాలతో వాతావరణం చల్లబడింది. వేడితో అల్లాడిని ప్రజలకు ఉపశమనం లభించింది. పలు గ్రామాల పరిధిలో పొలాలు సైతం పదునయ్యాయి. వేసవి దుక్కులకు అవకాశం లభించిందని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఆలూరు, ఆస్పరి, హాలహర్వి మండలాల్లో దాదాపు గంట పాటు ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. వెల్దుర్తి మండలంలో సాయంత్రం ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడింది. కృష్ణగిరి మండలంలో గాలివాన బీభత్సం సృష్టించింది. ఆలంకొండ గ్రామంలో నాలుగు కొట్టాల పైకప్పు రేకులు పూర్తిగా ఎగిరిపోయాయి. గ్రామస్తుడు ఖాశీ హోటల్‌పై చెట్టు విరిగిపడటంతో అందులో ఉన్న బాలిక నాగులు గాయపడటంతో ఆసుపత్రికి తరలించారు. పలు చోట్ల విద్యుత్ స్తంబాలు నేలకొరగడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

- ఆలూరు/కృష్ణగిరి



ఆలూరులో వర్షం పడుతున్న దృశ్యం



వెల్దుర్తిలో కురుస్తున్న వాన

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య



గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

తుగ్గలి: రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన బుధవారం రాత్రి తుగ్గలి సమీపంలో చోటు చేసుకుంది. గుంతకల్లు రైల్వే ఎస్‌ఐ మహేంద్ర గురువారం అందించిన వివరాలు.. తుగ్గలి రైల్వే స్టేషన్ సమీపంలోని 338-36 నంబరు కిలోమీటరు వద్ద హుబ్లీ నుంచి నరసాపుర్ వెళ్లే రైలు కింద పడి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడికి సుమారు 50 ఏళ్ల వయస్సు ఉండొచ్చని, ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదని తెలిపారు. రైల్వే సిబ్బంది సమాచారం మేరకు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంతకల్లుకు తరలించినట్లు ఎస్‌ఐ తెలిపారు. మృతుడి వివరాలు తెలిసిన వారు 9440627667, 9866144616 ఫోన్ చేయాలని ఆయన కోరారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలి



జిల్లెడబుడకలలో వృద్ధురాలిని ఓటు వేయాలని కోరుతున్న కోట్ల హరిచక్రపాణిరెడ్డి

దేవనకొండ: వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ నాయకుడు కోట్ల హరిచక్రపాణిరెడ్డి కోరారు. గురువారం మండలంలోని మాదాపురం, జిల్లెడుబుడకల గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పథకాలను వివరించి, మేనిఫెస్టో ప్రతులను పంపిణీ చేశారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు ప్రజల ఇళ్ల వద్దకే అందాలన్నా, దొరల దౌర్జన్యాల నుంచి విముక్తి కలగాలన్నా రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యే విరూపాక్షిని గెలిపించుకుని జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలన్నారు. ఆయన వెంట పార్టీ నాయకులు దివాకర్ నాయుడు పాల్గొన్నారు.

ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలి

ఆస్పరి: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ కర్నూలు ఎంపీగా బీవై రామయ్యను, ఆలూరు ఎమ్మెల్యేగా బుసినె విరూపాక్షిని గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీ మసాల పద్మజ, పార్టీ నాయకులు వైకుంఠం మల్లికార్జున చౌదరి, బుసినె చంద్రశేఖర్ ఓటర్లును కోరారు. గురువారం మండలంలోని చిన్నహోతూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో సర్పంచ్ హరిక్రిష్ణ, జేసీఎస్ మండల కన్వీనర్ బసవరాజు, జెడ్పీటీసీ సభ్యుడు దొరబాబు, కేడీసీసీ బ్యాంకు జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, నాయకులు దత్తాత్రేయ రెడ్డి, దుమ్మా నరసింహులు, నాయుడు, ఓంకార్ రెడ్డి, మునిస్వామి పాల్గొన్నారు.



చిన్నహోతూరులో ఓటు వేయాలని కోరుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



ఓటు వేయాలని కోరుతున్న సౌమ్య రెడ్డి

విరూపాక్షికి మద్దతుగా..

ఆలూరు రూరల్: వైఎస్సార్‌సీపీ ఆలూరు అసెంబ్లీ అభ్యర్థి విరూపాక్షికి మద్దతుగా ఆ పార్టీ నాయకురాలు సౌమ్య రెడ్డి గురువారం పెద్దహోతూరు గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీగా బీవై రామయ్యను, ఎమ్మెల్యేగా విరూపాక్షిని గెలిపించాలని అభ్యర్థించారు.



నెరణికి తండాలో ఓటు వేయాలని కోరుతున్న మల్లికార్జునచౌదరి

చంద్రబాబును నమ్మొద్దు

హొళగుంద: చంద్రబాబును నమ్మి టీడీపీకి ఓటు వేయొద్దని వైఎస్సార్‌సీపీ నాయకుడు వైకుంఠం మల్లికార్జునచౌదరి ఓటర్లకు సూచించారు. గురువారం ఆయన నెరణికి తండాలో ప్రచారం నిర్వహించారు. జగనన్న చేసిన మంచిని వివరిస్తూ ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరారు. అబద్ధాలు, మోసాలతో కాలం గడిపే చంద్రబాబు కావాలో ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చే జగనన్న కావాలో ఆలోచించాలన్నారు. మంచి పాలన కావాలనుకుంటే ఫ్యాను గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు బుసినే విరూపాక్షి, బీవై రామయ్యలను గెలిపించాలని కోరారు. హొళగుంద రాజానగర్ కాలనీలో ఎంపీటీసీ శేఖాంబీ ఆధ్వర్యంలో నాయకులు శేక్షావలి, ఖాదర్, బాషా, మౌల, పీరా తదితరులు ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని ప్రచారం చేశారు. ఎల్లార్తి, హొళగుంద, మార్లమడికి, పెద్దగోనెహాళ్, ఇంగళహాళ్ తదితర గ్రామాల్లోనూ వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు.